# Aid to Sudan, South Sudan, Djibouti and Eritrea

October 26, 2020

# సూడాన్, దక్షిణ సూడాన్, ద్జిబౌటి మరియు ఎరిత్రియాలకు సహాయం

అక్టోబర్ 26, 2020

1. ఆఫ్రికా ప్రజలను కష్టకాలంలో అక్కున చేర్చుకునే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, కోవిడ్ మహమ్మారి, ప్రకృతి విపత్తులతో అల్లాడుతున్న సూడాన్, దక్షిణ సూడాన్, ద్జిబౌటి మరియు ఎరిత్రియాలను ఆదుకోవడానికి 270 మెట్రిక్ టన్నుల ఆహార సహాయాన్ని అందించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. 155 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి, 65 మెట్రిక్ టన్నుల బియ్యం మరియు 50 మెట్రిక్ టన్నుల పంచదారతో కూడిన ఆహార సహాయాన్ని తీసుకొని భారతీయ నేవీకి చెందిన 'ఐరావత్' నౌక 24 అక్టోబర్ 2020న ముంబై పోర్టు నుంచి ఆఫ్రికా ప్రాంతానికి బయలుదేరింది. ఈ నౌక ద్జిబౌటీ, మసావా, పోర్ట్ సూడాన్ మరియు మొంబాసా పోర్టులను సందర్శించనుంది.

2. భారత్-ఆఫ్రికా దేశాల మధ్య పటిష్టమైన స్నేహ బంధాలు అలాగే సోదర సంబంధాలు అనేక శతాబ్దాలుగా స్థిరంగా కొనసాగుతూ అలాగే బలపడుతూ వస్తున్నాయి. ఆఫ్రికా దేశాలు మరియు ప్రజలకు భారత్ ఎల్లవేళలా సంఘీభావంగా నిలుస్తోంది అలాగే వారి అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం మరియు మానవతా సహాయ కార్యక్రమాల్లో భాగస్వామ్యం వహిస్తోంది.

3. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి మొదలైన నాటి నుంచి ఉభయ దేశాల్లోని తమ ప్రజలను ప్రత్యేక విమానాల ద్వారా స్వదేశాలకు తిరిగి చేర్చడం అలాగే వైద్యపరమైన సహాయాన్ని సరఫరా చేయడం వంటి అంశాల్లో ఆఫ్రికాలోని ఈ దేశాల ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 26, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.